శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## దుర్గామాత ఆశీస్సులతో అందరూ బాగుండాలి



**నెల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త-వైద్యం** విజయదశమి అంటే విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ కూడా కష్ట సుఖాలను అధిగమించి విజయం వైపు అడుగులేసేలా ఆ దుర్గామాత ఆశీస్సులతో ముందుకు సాగాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి మంత్రి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని అమ్మవారిని భక్తి శ్రద్దలతో వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధికి తన మేధోశక్తితో బాటలు వేస్తూ ప్రభుత్వాన్ని సుపరిపాలన వైపు ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ఆ శక్తి స్వరూపిని ఆశీస్సులు మెండుగా ఉండాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజలపై అమ్మవారి ఆశీసులు ఉండాలి : వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త** చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నామే విజయదశమి అని, ఈ పర్వదినం సందర్భంగా ప్రతి ఇంట్లో సుఖశాంతులు వెల్లివిరియాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ఆకాంక్షించారు. శనివారం దసరా సందర్భంగా జిల్లా ప్రజలకు వేమిరెడ్డి దంపతులు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిషాసురుడు అనే రాక్షసుడిపై దుర్గాదేవి సాధించిన విజయానికి, రావణుడిపై శ్రీ రామ చంద్రుడు సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా జరుపుకొంటారన్నారు. అడ్డంకులను అధిగమించే శక్తిని, ధర్మ మార్గాన్ని అనుసరించే ధైర్యాన్ని, ఆరోగ్యాన్ని, శ్రేయస్సును అందించాలని ఆకాంక్షించారు. మనం చేపట్టే ప్రతి పని విజయవంతం అయ్యేలా అమ్మవారి ఆశీసులు ఉండాలని కోరారు.

## డంపింగ్, మార్కెట్ యార్డులను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి



**నెల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త-వైద్యం** నగర నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సుడిగాలి పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా నవాబ్ పేటలోని డంపింగ్ యార్డు, వ్యవసాయ మార్కెటింగ్ యార్డులను మంత్రి ఆకస్మికంగా పరిశీలించారు. డంపింగ్ యార్డు నిర్వహణపై అక్కడి సిబ్బందిని అడిగి వివరాలు సేకరించారు. ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా వ్యవసాయ మార్కెటింగ్ యార్డును తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించారు. వ్యవసాయ మార్కెటింగ్ యార్డు వినియోగంపై అక్కడి సిబ్బందిని ఆరా తీశారు. అనంతరం పలు విషయాలపై సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట నారాయణ, విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, టీడీపీ శ్రేణులు ఉన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త-వైద్యం** విజయదశమి పండుగను పురష్కరించుకుని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ శుక్రవారం జిల్లా ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ ఈ పండుగతో అందరి జీవితాల్లో ఉన్న సమస్యలు తొలగిపోయి, సుఖశాంతులతో నిండాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానన్నారు. పండుగలన్నీ మనకు ఎక్కడ అన్యాయం, అధర్మం, మోసం జరిగినా, వాటి పైన పోరాటమే నేర్పుతున్నాయని, అన్యాయాన్ని ఎదిరించడం ప్రతి పౌరుడి బాధ్యతని అన్నారు. అధర్మాన్ని, అన్యాయాన్ని వధించిన రోజు, దుర్గామాత మహిషాసురుని వధించిన రోజును విజయదశమిగా జరుపుకుంటామన్నారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

### కాకాణి గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త** చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి రోజున దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని భవిష్యత్తులో మీరు చేపట్టబోయే ప్రతి పనిలో ఆ దుర్గామాత ఆశీస్సులతో విజయం సాధించాలని మాజీ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కాకాని గోవర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి పర్వదినాన్ని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలనిఆయన అన్నారు. దుష్టశిక్షణకు అమ్మవారు మహిషాసుర మర్ధిని అవతారం ఎత్తిందని, చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి పర్వదినాన్ని ప్రజలు జరుపుకుంటారని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో కందుకూరు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు



**ఆత్మకూరు, అక్టోబర్11ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత, శ్రీరాముని ఆశీసు ్సలతో చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలన్నారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి పండుగ అని ఈ విజయదశమని మీ జీవితంలో ఆశ, ధైర్యం, శక్తి నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు.

## తెల్లరాయి తరలిస్తున్న టిప్పర్ పట్టివేత




**సైదాపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త** ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తెల్లరాయి తరలిస్తున్న టిప్పర్‌ను సైదాపురం పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. ఎస్సై కాంతికుమార్ వివరాల మేరకు మండలంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తెల్లరాయి తరలిస్తున్నారన్న సమాచారం రావడంతో శుక్రవారం తెల్లవారుజామున స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో అనుమతులు లేకుండా తెల్లరాయి తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

## శ్రీవారి రథోత్సవంలో కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు, అక్టోబర్11 ప్రభాతవార్త :** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం రథోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. ఈ రథంపై స్వామివారు కొలువుదీరి భక్తులను అనుగ్రహించారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొని స్వామివారి రథాన్ని లాగే కార్యక్రమాన్ని చేపట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి స్వామివారి వాహనసేవలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

## అట్టహాసంగా రావణదహణ కార్యక్రమం

### పుణ్యజలాలతో వేలామంది భక్తులకు సంప్రోక్షణ

### జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగిన రాజరాజేశ్వరి దేవస్థానం



**నెల్లూరు, అక్టోబరు11 ప్రభాతవార్త-విద్య** జిల్లా చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అట్టహాసంగా రావణదహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని స్దానిక దర్గామిట్టలో వెలిసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడి ్డల ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు వేలసంఖ్యలో పాల్గొనటంతో ఆ ప్రాంతం పూర్తిగా భక్తులతో కికిరి పోయింది. 27 ప్రముఖ పుణ్యక్షేత్రాలనుండి తీసుకువచ్చిన పవిత్ర జలాలతను డ్రోన్స్ సహాయంతో వేలాది మంది భక్తులపై చల్లి సంక్షణ గావించారు. కార్యక్రమానికి తరలి వచ్చిన భక్తులు జైశ్రీరామ్.. జైశ్రీరామ్ నిధాలతో హోరెత్తించగా ఎమ్మెల్యే కోటంరెడ్డి విల్లు దరించి బాణం వదిలి రావణదహణ కార్యక్రమాన్ని గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలోనే ప్రప్రథమంగా నెల్లూరు నగరంలో రాజరాజేశ్వరి అమ ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 60 అడుగుల రావణాసురుని వధ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టామన్నారు. అ అమ్మవారి ఆశీస్సులతో వచ్చే ఏడాది ఇంతకన్నా ఘనంగా ఈ వేడులను నిర్వహించనున్నామన్నారు. నెల్లూరు గ్రామ దేవత ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి పాదాల చెంత గణేష్ గాట్‌లో కార్తీకదీపోత్సవాన్ని అందరి సహకారంతో వేడుకగా నిర్వహిస్తామన్నారు. ఇంత ఘనంగా జరిగేందుకు కృషిచేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు.





## యుద్ధప్రాతిపదకన పంపింగ్ స్టేషన్ మరమ్మత్తు పనులు : మంత్రి నారాయణ



**పొదలకూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త** నెల్లూరు నగర ప్రజలకు త్రాగునీటిని అందించే మహమ్మదాపురం పంపింగ్ స్టేషన్‌కు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. భారీ వర్షం ఈదురు గాలులుగా ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్న పొదలకూరు మండలం మహమ్మదాపురంలోని త్రాగునీటి సరఫరా కేంద్రంను మంత్రి నారాయణ శుక్రవారం సందర్శించారు. మెగా వాటర్ ప్లాంట్ మొత్తాన్ని కలియ తిరిగి దెబ్బతిన్న ట్రాన్స్ఫ్రర్మర్లు, మోటార్ల రిపేరు గురించి పబ్లిక్ హెల్త్ ఎస్ఇ మోహన్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండే మెగా ప్రాజెక్టు డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పనితీరు మార్చుకోవాలంటూ హెచ్చరించి, యుద్ధప్రాతిపదికన రిపేర్లు పూర్తి చేసి నెల్లూరు నగరానికి వెంటనే మంచి నీరు అందించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో 550 కోట్ల రూపాయిల వ్యయంతో నగర ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. రాబోయే 30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పొదలకూరు మండలం మహమ్మదాపురం వద్ద పంపింగ్ స్టేషన్‌ను నిర్మించామన్నారు. అయితే బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులకు ట్రాన్స్ఫార్మర్ పేలడంతో నెల్లూరు నగరానికి తాగునీటి సరఫరా ఆగిపోయిందన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే వాస్తవాలు తెలుస్తాయని ముఖ్యమంత్రి తరచూ చెప్తుంటారని, ఆ మేరకు మెగా వాటర్ ప్రాజెక్టును సందర్శించామన్నారు. రెండు మోటార్లు ఏర్పాటు చేసినప్పటికీ, కేవలం ఒక మోటారుతోనే పంపింగ్ జరుగుతున్నట్లుగా తెలిసిందన్నారు. గత ప్రభుత్వంలో మెయింటెనెన్స్‌కు నిధులు మంజూరు చేయకపోవడంతో రిపేర్లు చేయించలేదని అధికారులు తన దృష్టికి తెచ్చారన్నారు. పూర్తి స్థాయిలో ట్రాన్స్ఫార్మర్లను, మోటార్లను తక్షణమే రిపేర్లు చేయించలేదని ఆదేశించామన్నారు. అదే విధంగా నెల్లూరు నగరంలో 550 కోట్ల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశామని, ఐదు శాతం పెండింగ్ పనులు చేయించలేక నిలిపివేశారన్నారు. వీటికి నిధులు మంజూరు చేసి తొందరలో పూర్తి చేస్తామన్నారు. నెల్లూరు నగరాని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా చేస్తామన్నారు. అదే విధంగా ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్‌తో నిధులు మంజూరు చేయించి, అమృత్ పథకం ద్వారా రాష్ట్రంలోని 120 మున్సిపాలిటీలలో నిరంతర త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోవు రెండు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి బాట పట్టిస్తామన్నారు. పబ్లిక్ హెల్త్ ఎస్ఇ మోహన్, మెగా వాటర్ ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

## 182 మద్యం దుకాణాలకు 3853 దరఖాస్తులు

### 14న లాటరీ ద్వారా దుకాణాల కేటాయింపు

**నెల్లూరు క్రైం, అక్టోబర్ 11, ప్రభాతవార్త** నూతన మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తు దాఖలు ప్రక్రియ శుక్రవారం సాయంత్రంతో ముగిసింది. జిల్లా వ్యాప్తంగా 182 మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తు ఆహ్వానించగా మొత్తం 3853 దరఖాస్తులు అందినట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ నెల 14న నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో దుకాణాల కేటాయింపుకు లాటరీ ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు. దరఖాస్తుదారు కానీ ఆయన ఆమోదించిన వ్యక్తిగాని లాటరీ ప్రక్రియకు హాజరు కావచ్చు అని తెలిపారు. లాటరీలో లైసెన్స్ దక్కిన వారు ఈ నెల 16 నుండి కొత్త మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త** విజయవాడలోని ఉండవల్లిలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం మర్యాదపూర్వకంగాకలిశారు. నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించే విధంగా చూడాలని లోకేష్‌ని కోరారు. రామాయపట్నం పోర్టు ప్రాంతంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(బీపీసీఎల్) ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం కందుకూరు నియోజకవర్గంలోని పలువురు దాతలు అందించిన రూ.4,65,726 రూపాయల విరాళాన్ని లోకేష్‌కి నాగేశ్వరరావు అందజేశారు.

## గంజాయి విక్రేత అరెస్టు : పదిన్నర కిలోల గంజాయి స్వాధీనం



**కోవూరు, అక్టోబర్11, ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పరిధిలోని రైల్వే యార్డ్ ఎదురుగా గంజాయిని అక్రమంగా అమ్మడానికి ప్రయత్నిస్తున్న భరంపూర్ ఒరిస్సా రాష్ట్రానికి చెందిన హిమాన్స్ శేఖర్ మర్జిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి రెండు లక్షలు విలువ చేసే పదిన్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అజ్ఞాత వ్యక్తుల నుంచి వచ్చిన ముఖ్యమైన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోవూరు సర్కిల్ సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్, ఐడీ పార్టీ సిబ్బంది ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో గంజాయి అక్రమంగా తరలిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు అజ్ఞాత వ్యక్తుల నుంచి వచ్చిన ముఖ్యమైన సమాచారం మేరకు పడుగుపాడు రైల్వే యార్డ్ సమీపంలో ఒరిస్సా రాష్ట్రానికి హిమాన్స్ శేఖర్ మర్జి తన బ్యాగ్‌లో రెండు పార్శిల్ ప్యాకెట్లను పెట్టుకుని ఉన్నాడు, తీరా అతన్ని పట్టుకుని విచారిస్తే రెండు పార్శిల్‌లలో గంజాయి ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ గంజాయి అమ్మడానికి ప్రయత్నిస్తుండగా కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా సమక్షంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా కోవూరు ప్రజానీకానికి ప్రత్యేకమైన విషయాలను తెలియజేస్తున్నామని, ఎక్కడైనా ఇటువంటి మాదకద్రవ్యాలు గానీ, అసాంఘిక కార్యక్రమాలను చేపడుతుంటే అటువంటి వివరాలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. చెప్పిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ విధమైన సమాచారం ఇచ్చిన వ్యక్తికి ప్రభుత్వం ద్వారా తగిన పారితోషకం ఇచ్చేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా తిరుగుతుంటే వెంటనే అటువంటి వారి సమాచారాన్ని పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఇటీవల కాలంలో కూడా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని రిమాండ్ నిమిత్తం వారిని జైలుకు తరలించడం జరిగిందన్నారు. గంజాయి నిందుతుని అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, ఐడీ పార్టీ సిబ్బంది సునీల్, రషీద్, సతీష్, రమేష్‌లను ప్రత్యేకంగా అభినందించి రివార్డుల కొరకు జిల్లా ఎస్పీకి తెలియజేయడం జరిగిందన్నారు.

## సరసమైన ధరలకు నిత్యావసర సరుకుల అమ్మకం



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త** నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తిన కార్తీక్ తెలిపారు. శుక్రవారం నగరంలోని నవాబ్‌పేట రైతు బజారులో వినియోగదారులకు తక్కువ ధరలకు వంట నూనెలు అందించే కౌంటర్‌ను రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డితో కలసి జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన బిపిటి రకం బియ్యం, కందిపప్పు, పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ తక్కువ ధరకు అందించేందుకు జిల్లాట 18 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. నీటి ద్వారా కందిపప్పు కేజీ 150, బిపిటి రకం స్టీమ్ రైస్ కేజీ 45, రా రైస్ కేజీ 47లతో పాటు నేటి నుండి పామాయిల్ లీటర్ 110, సన్ఫ్లర్ ఆయిల్ లీటర్ 124 లకు విక్రయిస్తున్నామన్నారు. ఒక్కో రేషన్ కార్డుపై 3 లీటర్ల పామోలిన్, ఒక లీటర్ సన్ఫ్లవర్ ఆయిల్ అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా టమోటాలను కేజీ 42, ఉల్లిపాయలు కేజీ 32 రూపాయిలకు అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా ప్రజలను కోరారు. రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పౌర సరఫరాల వ్యవస్థను పటిష్టం చేసి ప్రజలకు నిత్యవసరాలను సరసమైన ధరలకు అందించేందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి సమిష్టి కృషి చేస్తున్నారన్నారు. రేషన్ షాపులను పటిష్టం చేసి, బహిరంగ మార్కెట్‌లో ధరలను నియంత్రించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటరమణ, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 389 దరఖాస్తులు



**కోవూరు, అక్టోబర్10 ప్రభాతవార్త :** కోవూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించి శుక్రవారం నాటికి 21 షాపులకు గానూ 389 దరఖాస్తులను ఆన్‌లైన్ , ఆఫ్‌లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని ఎక్సైజ,ఎ.ఈ .ఎస్. రమేష్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కోవూరు మండలానికి సంబంధించి 6 మద్యం షాపులను ప్రభుత్వం గుర్తించడం జరిగిందని, ఒక్కొక్క షాపుకు సంవత్సరానికి 85 లక్షలు లైసెన్సు పొందిన వారు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా కొడవలూరు మండలానికి సంబంధించి 5 మద్యం షాపులు, విడవలూరు మండలానికి సంబంధించి 4 మద్యం షాపులు, అల్లూరు మండలానికి సంబంధించి 6 షాపులకు గానూ ఒక్కొక్క షాపుకు లైసెన్సు పొందిన వారు 55 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు.గతంలో సంవత్సరానికి చెల్లించాల్సిన మొత్తాన్ని 3 దఫాలుగా చెల్లించే పరిస్థితి ఉండేదని, ప్రభుత్వ దీనిని 6 దఫాలుగా చెల్లించేలా లీజు దారులకు అవకాశం కల్పించిందన్నారు..మద్యం షాపుల లైసెన్సులకు గానూ ఒక వ్యక్తి ఒక దరఖాస్తు మాత్రమే చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకునే అవకాశం ఈ నూతన మద్యం పాలసీ కల్పించిందన్నారు. ముఖ్యంగా గతంలో లైసెన్సుదారుని మార్జిన్ మనీ 10 శాతం ఉండేదని, ప్రస్తుతం దానిని 20 శాతంకు పెంచడం జరిగిందన్నారు. మొత్తం వచ్చిన దరఖాస్తును పరిశీలించిన తర్వాత అక్టోబర్ 14వ తేది ఉదయం 8 గంటలకు నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో లైసెన్సుదారుల సమక్షంలోనే పారదర్శకంగా ఈ లాటరీ డిప్ తీయడం జరుగుతుందన్నారు. ఎక్సైజ్ సీఐ కిషోర్, ఎస్సై మోహన్‌రావు, సిబ్బంది ఉన్నారు.

## అంకమ్మ తల్లికి విశేష పూజలు



**విడవలూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** మండల కేంద్రం ఆదిదేవతకి విజయదశమి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు అర్చకులు కొర్నా గిరి నిర్వహించారు. 8 రోజు అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నైవేధ్యాలు సమర్పించారు. రాత్రి పూల అలంకరణ, వివిధ రకాల పూజలు చేయడంతో అమ్మవారు భక్తులకు ప్రత్యేక రూపంలో దర్శనమిచ్చారు. మహిళలు గుడికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిపారు. భజన భక్తమండలి వారిచే భక్తి గీతాలు ఆలపించారు. ఉభయకర్తలుగా పూండ్ల హరినాథ్ రెడ్డి, హరితమ్మ, అచ్యుత్ రెడ్డి, మాధవి, పొన్నలూరు మురళి మోహన్ రెడ్డి, మహిత, కాటంరెడ్డి సుబ్బారెడ్డి, కమలమ్మలు వ్యవహరించారు.

## మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు



**విడవలూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** విజయదశమి సందర్భంగా మండలంలో ప్రజలు పండుగవేడుకలు అత్యంత ఘనంగా జరుపుకోవాలని ప్రతి ఒక్కరికి దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఊటుకూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు పొన్న వెంకట కృష్ణారెడ్డి కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## దుర్గాదేవికి మహిషాసుర మర్ధిని అలంకారం



**విడవలూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** మండల కేంద్రం మహాలక్ష్మి అమ్మ గుడి సెంటర్లో శరన్నవ రాత్రిలు పురస్కరించుకుని 9వ రోజు సందర్భంగా శ్రీ దుర్గాదేవికి ఉదయం నుండి రాత్రి వరకు వివిధ రకాల అర్చనలు, పూజలు, అలంకారములు చేయడంతో అమ్మవారు మహిషాసుర మర్ధిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. విజయదశమి వేడుక ల్లో శుక్రవారం పట్నం రాము, లలిత, చెముకుల కృష్ణ, చైతన్య, సంగీత, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, మల్లీశ్వరమ్మ దంపతులు పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం విజయదశమి కమిటీ సభ్యులు భక్తులకు నైవేధ్యాలు పంచిపెట్టారు. అర్చకులు శ్రీనివాస్ శర్మ, సుధీర్ పాల్గొన్నారు.

## దుర్గమ్మ సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే



**విడవలూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** మండలం లక్ష్మీపురం గ్రామంలో విజయదశమి వేడుకల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి దుర్గమ్మ సన్నిధిలో చేరుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా వేడుకలు ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని కోరుతూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ఎంపిపి ఆవుల శ్రీనివాసులు, గ్రామ కాపులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు



**కందుకూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** చెడుపై సాధించిన విజయమునకు గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగను అందరూ భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని, అందరి ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన బుర్రా



**కందుకూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** కందుకూరు నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే, కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ విజయదశమి శుభా కాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని అన్నారు. ఈ దసరా మీ జీవితాల్లో విజ య దుందుభి మోగించాలని, ఆ దుర్గామాత కటాక్షం నియో జకవర్గ ప్రజలపై ఎల్లవేళలా అందరిపై ఉండాలని కోరుకుంటూ కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్థలం వివాదం.. కేసు నమోదు

ఉలవపాడు, అక్టోబర్ 11, ప్రభాతవార్త ఉలవపాడు మండలం బద్దిపూడి గ్రామం నివాసి అయిన కందుల శ్రీను అనువారికి 3.5 సెంట్లు ఇంటి స్థలంలో కందుల శ్రీ ను అన్న కుమారులైన కందుల రాము, కందుల నాగరాజు, కందుల పద్మ అను వారలు సదరు కందుల శ్రీను స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి స్థలంలోని చెట్లను కొట్టివేశారని, అంతే కాక ఎందుకిలా చేశారని ప్రశ్నించినందుకు కందుల శ్రీనుని తిట్టి కొట్టబోయినట్లు, కందుల శ్రీను పోలీసు స్టేషన్‌కు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉలవపాడు ఎస్సై అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చెరువు కట్ట ధ్వంసంపై కేసు నమోదు

**ఉలవపాడు, అక్టోబర్ 11, ప్రభాతవార్త** కృష్ణాపురం గ్రామస్తులైన మోటుపల్లి వెంకటేశ్వర్లు, ఘోరాల వీరాస్వామి సదరు ఇరువురు కలిసి కృష్ణాపురం చెరువు యొక్క కట్టను ధ్వంసం చేసినట్లు అదే గ్రామస్తులు ద్వారా సదరు విషయం తెలుసుకుని జలవనరుల శాఖ సహాయక కార్యనిర్వహణ ఇంజనీర్ యు.సీతా రామయ్య ప్రభుత్వ ఆస్తులు పైన తెలిపిన వారు ధ్వంసం చేసినట్లు పోలీసు స్టేషన్‌కు వచ్చి ఇచ్చిన రిపోర్టు మేరకు ఉలవపాడు ఎస్సై అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## విద్యుత్ శాఖ అతిధి గృహాన్ని ప్రారంభించిన శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కరెంటు ఆఫీస్‌లో విద్యుత్ శాఖ అతిధి గృహాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు అత్యాధునిక వసతులతో ఈ అతిధి గృహాన్ని నిర్మించారని చూడచక్కగా, మంచి వసతులతో నిర్మించిన విద్యుత్ శాఖ ఎస్సీ ఇతర అధికారులను మన స్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. నిర్మాణాలు చేయడం చాలా సులభమని, నిర్వహణ చాలా కష్టమన్నాడు. పది కాలాల పాటు బాగుండాలంటే నిర్వహణను జాగ్రత్తగా చూసుకోవాలని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్ఈ విజయన్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు శ్రీధర్, సోమశేఖర్‌రెడ్డి, జగదీష్, సుధాకర్, గోపి, శ్రీనివాసరావు, రమేష్ చౌదరి, బెనర్జీ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, అశోక్, సునీల్, శ్రీను, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, స్థానిక కార్పొరేటర్ భీమినేని మురహరి, బీజేపీ నాయకులు గడ్డం విజయ్‌కుమార్, టీడీపీ నాయకులు ఉప్పు భాస్కర్, రమణయ్య నాయుడు, రమణ, అరవింద్, భరత్, సుబ్బరాజు, ప్రణీత్, తరుణ్, జనసేన నాయకులు బిల్లా ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

## నారీ శక్తి విజయోత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి

### - నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన వేమిరెడ్డి



**కోవూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త** విజయదశమి విశిష్టత చాటిచెప్పేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన నారీ శక్తి విజయోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. విజయవాడ పున్నమి ఘాట్ వద్ద జరిగిన నారీ శక్తి విజయోత్సవ్ సంబరాలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దంపతులతో పాటు హోంమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి దుర్గేష్ పలువురు టీడీపీకి చెందిన మహిళా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## దసరా వచ్చేసింది

**మనుబోలు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ఏడాదిగా ఎదురు చూస్తున్న విజయదశమి వచ్చేసింది. శనివారం ఉదయం 6గంటల నుండి ఆదివాం ఉదయం 6గంటల వరకు విజయదశమి ఆయుధాల పూజ నిర్వహించనున్నారు. ప్రతి ఏటా దసరాకు పల్లెల్లు, పట్టణాల్లో ఎక్కడా లేని ఆదరణ ఉంది. ఈ ప్రయత్నంలో శుక్రవారం మనుబోలు కోదండరామపురం, పలు కూడలిలో దసరా వ్యాపారం జోరుగా సాగింది. అరిటి పిలకలు, గుమ్మడికాయలు, బొరుగులు, శనగలు, పూలదండలు, పూలు, వ్యాపారం జోరుగా సాగింది. దసరాను పురష్కరించుకుని పూల ధరలు ఆకాశాన్నంటాయి. పూలదండలు కొనలేని పరిస్థితి నెలకొంది. ఒక్కో దండ ధర రూ.300లు పలికింది. ఆయుధాల పూజకు కావాల్సిన పూలు, గుమ్మడి కాయలు, అరటిపిలకలు, బొరుగుల ధరలు వ్యాపారస్తులు విపరీతంగా పెంచేశారు. అయినప్పటికి ప్రజలు రాజీపడకుండా ఆయుధాల పూజకు కావాల్సిన సామాగ్రిని కొనేశారు. శనివారం ఆయుధాల పూజకు రైతు కుటుంబాలు సిద్దమయ్యారు. కొందరు శుక్రవారం ఆయుధాల పూజను జరుపుకున్నారు. శనివారం మాంసాహారం తినే పద్దతి వద్ద కొందరు శుక్రవారమే జరుపుకోవడం విశేషం. మనుబోలు కోదండరామపురం, మనుబోలు గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు పోటా పోటీగా నిర్వహిస్తున్నారు. రెండు చోట్ల అమ్మవారి వివిధ అలంకరణలతో దర్శనమిచ్చింది. కోదండరామపురం మహిళా మండలి వద్ద దేవాంగుల వీధిలో పోలేరమ్మ గుడి వద్ద రాత్రి వేళ దసరా సందడి కనిపించింది. నేడు శనివారం విజయదశమి పూజలకు వ్యాపారస్తులు, పలు వాహనాల యజమానులు సిద్దమయ్యారు.

## శ్రీరామలింగేశ్వరస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ



**మనుబోలు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** మండలంలోని బద్దెవోలు గ్రామంలో ఈనెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నారు. దేవాదాయధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఇక్కడ నూతన శివాలయం జీర్ణోద్ధరణ చేస్తున్నారు. ఇక్కడ అనాధిగా నిర్మించిన పురాతన దేవాలయం శిధిలావస్థకు చేరుకుంది. ఏటా వర్షాకాలం దేవాలయ ప్రాంగణం మునిగిపోతుంది. గతేడాది వర్షాలకు దేవాలయం వరదల్లో చిక్కుకుంది. ఆ సమయంలో చేపలు కూడా దేవాలయంలో కనిపించాయి. దీంతో గ్రామస్తులంతా పురాతన పాడుబడిన శిధిలావస్థకు చేరిన శివాలయం జీర్ణోద్ధరణకు పూనుకున్నారు. ఈ ప్రయత్నంలో నూతన దేవాలయాన్ని సుందరంగా నిర్మించారు. ఇందుకోసం ఈనెల 19నుంచి 21వ తేదీ వరకు శ్రీమదివ్యసైవాగమానుసారంగా నూతన విగ్రహ ప్రతిష్ఠకు కార్యచరణ సిద్దం చేశారు. ఈ కార్యక్రమానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దంపతులను ఆ గ్రామస్తులు ఆహ్వానించారు. ఇందుకోసం పెద్దకరపత్రాన్ని సిద్దం చేశారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఫొటోలు ముద్రించి ఇక్కడ శివాలయ జీర్ణోద్ధరణ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం నెల్లూరు అల్లీపురంలో సర్వేపల్లి శానసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసానికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య ఆయనను ఆహ్వానించి కరపత్రాన్ని విడుదల చేశారు.

## ఉప సర్పంచ్ తులసి దూకుడు



**మనుబోలు ,అక్టోబర్ 11, ప్రభాతవార్త :** మండలంలోని జట్లకొండూరు పంచాయతీ ఉప సర్పంచ్ ఆవుల తులసిరామ్ గ్రామంలో పని చేస్తున్న తీరు వైవిధ్యంగా ఉంది. అధికారం ఉన్నా లేకున్నా ఉప సర్పంచ్ ఆవుల తులసీరామ్ పని చేస్తున్న తీరు ఆసక్తిగా కనిపిస్తుంది. 2019 నుంచి 2024 ఎన్నికల వరకు వైకాపా ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆ గ్రామ ఉప సర్పంచ్ ఆవుల తులసిరామ్ అధికార పార్టీలో అనేక ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో దూకుడుగా పని చేశారు. ఇప్పుడు 2024 తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం వచ్చినా ఉప సర్పంచ్ ఆవుల తులసి ఏ మాత్రం తగ్గేదేలా అన్న చందంగా ముందుకు దూసుకెళ్తున్నాడు. ఉండేది తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అయినప్పటికి చురుగ్గా పని చేస్తున్నారు. ఈ ప్రయత్నంలో శుక్రవారం సర్పంచ్ కట్టుమూరి నాగమ్మ ఆధ్వర్యంలో అరుంధతి వాడలో కొత్త మోటారు, కొండూరు సత్రంలో మోటారు రిపేరు చేయించి ప్రజలకు దసరా పండుగకు నీటి ఎద్దడి లేకుండా పని చేశారు. గత వారంలో ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు చేయించి ఎప్పటికప్పుడు గ్రామస్తులకు సేవలు చేస్తున్నారు. అలాగే ఎంపీపీ నిధులతో వాటర్ ప్లాంట్ ఓపెన్ చేయించి కుడితిపల్లి గ్రామంలో వార్డుమెంబరు సహకారంతో పని చేయించారు. మూడు బోర్లు, ఒక వాటర్ ప్లాంట్ అక్కడ ఏర్పాటు చేశారు. ఇలా పంచాయతీలో ఉప సర్పంచ్ ఆవుల తులసిరామ్ పని చేస్తున్న తీరు అధికారం లేదనే నిరాశ చెందకుండా పని చేస్తున్నారు. మొన్న జరిగిన సర్వసభ్య సమావేశంలో అధికారులను, ఏ మాత్రం జంకు బంకు లేకుండా నిలదీశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా వైకాపాకు చెందిన ఒక ఉప సర్పంచ్ పని చేస్తున్న తీరు గురించి ఇప్పుడు చర్చనీయాంశమైంది.

## సుబ్బారెడ్డిని పరామర్శించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని 9వ డివిజన్‌లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ క్లాస్ మీట్ అయిన కోడూరు సుబ్బారెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో కలుసుకొని సుబ్బారెడ్డిని పరామర్శించారు. గత కొద్ది రోజులు సుబ్బారెడ్డి ఆరోగ్యం బాగాలేదనే విషయాన్ని తెలుసుకున్న తన మిత్రుడు మంత్రి పొంగూరు నారాయణ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. సుబ్బారెడ్డి నీకు నేనున్నా.. ఏం అధైర్య పడొద్దు.. నీకు ఏం కావాలన్నా నేను చేసుకుంటానని తన ఫ్రెండ్ సుబ్బారెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు మంత్రి నారాయణ కొండంత ధైర్యాన్ని ఇచ్చారు. దీంతో సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## శ్రీ మహిషాసుర మర్దిని దేవి గా వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి



**రాపూరు, అక్టోబరు11ప్రభాతవార్త** ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి దుర్గాష్టమి సందర్భంగా వాసవీ మాతశ్రీ మహిషాసుర మర్దినీదేవి గా భక్తులకు దర్శనం ఇచ్చింది. రాపూరులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా తొమ్మిదవ రోజైన శుక్ర వారం అమ్మవారికి శ్రీ మహిషాసుంమర్దినీ దేవి అలంకారం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నిత్య కొలువు అనంతరం, సహస్ర నామార్చన, కుంకుమార్చన, మహా నివేధన సమర్పణ చేశారు. సాయత్రం అమ్మవారిని పలు రకాలైన పుష్పాలతో శోబాయమానంగాతీర్చిదిద్ది అమ్మవారికి మహిషాసుర మర్దినీ దేవి అలంకారం నిర్వహించారు. వాసవీ మహిళా మండలి వారిచేలలితా సహస్ర నామ పారాయణం, భజనలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోనిశ్రీ మహి షాసుర మర్దినీ దేవిగా వున్న వాసవీ అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మేంటా నరేంద్ర, జోత్స్న, మిరియాల వెంకటరమణమ్మ, మిరియాల చంద్రశేఖర్, పుష్పా షామీలి, మిరియాల జగదీష్, మహితాలు వ్యవహరించారు.

## బజాజ్‌ఫైనాన్స్‌సంస్ధ ఘరానా మోసం

**మోసపోయిన మండలంలోని కలవళ్ల నివాసి**

**చనిపోయిన వ్యక్తిపై రూ.3.27లక్షలు రుణం మంజూరు**

**లోను ఈఎంఐచెల్లించాల్సిందిగా వారసులపై వత్తిడి**

**పోలీసులుకు పిర్యాదు- లబోదిబో మంటున్న బాధితులు**

**వలేటివారిపాలెం అక్టోబరు 11, ప్రభాతవార్త** బజాజ్ ఫైనాన్స్ సంస్ధకి సంబందించిన ఘరానా మోసం ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. చనిపోయిన వ్యక్తిపై 31.18శాతం వడ్డీతో 30నెలల్లో తిరిగే చెల్లి ంచే పద్ధతిపై రూ.3,27,886లు లోను మంజూరు చేయించారు. ఈ మేరకు పోలీసులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనివాపోతున్నారు. దీంతో బాధితులు లబోదిబో మంటున్నారు. వివరాల్లోకి వెళ్తే...మండలంలోని కలవళ్ల గ్రామానికి చెందిన జడ మరియమ్మ కందుకూరు కోటారెడ్డి హాస్పటల్‌లో పనిచేస్తూ 3,ఏప్రిల్ 2024న మృతి చెందింది. ఈమె బ్రతికున్న సమయంలో బజాజ్‌ఫైనాన్స్ సంస్ధ ద్వారా రుణ లావాదేవాలు జరి పారు. ఎటువంటి బాకీలేకుండానే ఆమె మృతి చెందింది. ఈమెకి సిబిల్ స్కోరు బాగా ఉండడంతో బజా జ్‌ఫైనాన్స్‌కి చెందిన కె.వెంగయ్య అనే ఉద్యోగి కొత్తగా లోను మంజూరు చేస్తామంటూ కలవళ్ల గ్రామానికి వెళ్లారు. మరియుమ్మ మృతిచెందిందని తెలుసుకొన్నారు. ఇన్సూ రెన్స్ మంజూరు చేస్తామని కుటుంబ సభ్యులకు చెప్పారు. ప్రాసెస్ చేసి సెల్‌కి వచ్చిన ఓటీపీలు తెలుసుకున్నారు. ఆ తరువాత మృతిచెందిన జడా మరియమ్మ పేరున 27,జూన్,2024లో బజాజ్ ఫైనాన్స్ సంస్ధ రూ.3,27,886ల లోను సొమ్ము డ్రాచేసిన ట్లు మృతురాలి కుమారుడు దిలీప్ తెలిపారు. ఒక నెల ఈఎంఐ సైతం చెల్లించారు. ఆ తరువాత ఈఎంఐలు చెల్లించకపోవడంతో బజాజ్ ఫైనాన్స్ సంస్ధ సిబ్బంది రికవరీకోసం క్షేత్రస్ధాయికి వెళ్లారు. రుణగ్రహీత మరి యమ్మ మృతి చెందిందని తెలుసుకున్నారు. మృతురాలి కుమారుడు దిలీప్‌కి పోన్ నంబరు సేకరించి పోన్ చేశారు. దీంతో కధ బయటకి వచ్చింది. తన తల్లి మరియుమ్మ ఏప్రిల్ 3వ తేదీనే మృతిచెందిందని, జూన్‌లో ఎలా లోను మంజూరు చేశారని ప్రశ్నించారు. ఈ మేరకు ఆగస్టు 28,2024న కందుకూరు టౌన్ పోలీ సులుకు పిర్యాదు చేసినట్లు దిలీప్ తెలిపారు. అయినా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తనకు నోడ్యూస్ సర్టిపికెట్ మంజూరుచేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన ఉన్నతాధికారులుకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహర్నవమి వేడుకలు

### -శ్రీ గజలక్ష్మీ అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు





**నెల్లూరు, అక్టోబరు11 ప్రభాతవార్త-విద్య** దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నగరంలోనిస్థానిక స్టోన్‌హౌస్‌పేటలో వెలసియున్న శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం మహర్నవమి సందర్భంగా కన్యపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగానిర్వహించారు. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీగజలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనబాగ్యాన్ని కల్పించారు. మూలవర్లకు మహిషారుర మర్దిని అలంకారం, పూలంగిసేవ, కుంబం పోయుట చెరుతో ప్రత్యేక అలంకారాలను భక్తి శ్రద్దలతో గావించారు. ఉభయకర్తలుగా హరినారాయణ, శిరీష దంపతులు, చంద్రశేఖర్, సునీత దంపతులు, గ ంద్రి రమామణిలు వ్యవహరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్యాహ్నం నిత్యాన్నదాన కార్యక్రమాన్ని కోనసాగించి, సాయంత్రం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భారతి సంగీత విద్యాలయం ఆధ్వర్యంలో సంగీత విభావరిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి చైర్మన్ కోట గురుబ్రహ్మం, గౌరవాధ్యక్షులు కొండా ప్రవీన్ శంకర్, ఆర్యవైశ్యమహాసభ రాష్ట్ర నాయకులు శేగు షణ్ముకరావులు మాట్లాడుతు భక్తులకు ఎటువంటి అసౌకార్యలు జరుగకుండా అన్నీ ఏర్పాట్లుచేశామన్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహర్నవమి సందర్భంగా కన్యపూజ, అమ్మవారికి గజలక్ష్మి అలంకారం చేయనున్నామన్నారు. శనివారం విజయదశమిని పురస్కరించుకుని శమీపూజ, మూలవర్లకు పూలంగిసే, సాయంత్రం నగరోత్సవ కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. భక్తులు అందరూ పాల్గొని అమ్మవారిని దర్శించి తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి నిచ్చెనమెట్ల చిరంజీవి, కోశాదికారి జనార్ధన్‌రావు, ఉపాధ్యక్షులు వేముల ప్రసాద్, సహాయకార్యదర్శి మునగా వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు ఎంపి ఆంజనేయులు, ఉత్సవ కమిటీ సభ్యులు సోమిశెట్టి నాగేశ్వరరావు, బైసాని పార్ధసారది, పుసుమర్తి సురేష్ కుమార్, టంగుటూరు సుబ్బరాయుడు, లక్ష్మీరావు, విజయలక్ష్మీ, రాధ, శ్రీకళ, నూతి రాజశేఖర్, బాలచెన్నయ్య, సోములు, నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోనలో ధనలక్ష్మీ దేవి గా ఆదిలక్ష్మి అమ్మవారు



**పెంచలకోన(రాపూరు), అక్టోబరు11ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి పట్టమహిషి శ్రీ ఆదిలక్ష్మీఅమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా తోమ్మిదవ రోజైన శుక్రవారం నవమి సందర్భంగాఆదిలక్ష్మీ అమ్మవారికి ధనలక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి వస్త్ర సమర్పణ, పుష్పాలంకరణ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు అమ్మవారికి పాలు, పెరుగు, తేనే. నెయ్యి, పంచదాలతో పాటు, పలు రకాలైన పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం (అభిషేకం), నిర్వహించారు. తదుపరి అమ్మవారికి ధనలక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవ నిర్వహించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి అమ్మవారికి ప్రాకారోత్సవం నిర్వహించారు. ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షణలో, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వాముల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గోని విజయలక్ష్మీ అలంకారం లోని ఆధిలక్ష్మీ అమ్మవారిని దర్శించుకోని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, వర్ధన్ స్వామి, నాగరాజు స్వామి, ఆలయ వేదపండితులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా రాజంపేటకు చెందిన మోదుగుల పెంచలయ్య, కళావతి, నెల్లూరుకు చెందిన నువ్వుల మంజుల, వీరంపల్లికి చెందిన జంగం శ్రీరాములు, రాజమ్మలు వ్యవహరించారు.

## శ్రీ మహిషాసుర మర్దినీ దేవిగా రాపూరమ్మ తల్లి



**రాపూరు, అక్టోబరు11ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ తల్లికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలోబాగంగా అమ్మవారికి తోమ్మిదవ రోజైన శుక్రవారం మహర్నవమి సందర్భంగా శ్రీ మహిషాసుర మర్దినీ దేవిగా రాపూరమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పలు రకాలైన పుష్పాలతో శోబాయమానంగా అలంకారం నిర్వహించి శ్రీ మహిషాసుర మర్దినీ దేవి అలంకారం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని శ్రీ మహిషాసుర మర్దినీ దేవి అలంకారంలో వున్న రాపూరమ్మ తల్లిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. రాత్రి 9 గంటలకు అమ్మవారికి పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయ కర్తలుగా రాపూరు పడమర వీధికి చెందిన గుత్తి శివ కుటుంబసభ్యులు వ్యవహరించారు.

## శ్రీ మహిషాసుర మర్దినీ దేవి అలంకారంలో అంకాళ పరమేశ్వరీ



**వేపినాపి(రాపూరు), అక్టోబరు11ప్రభాతవార్త** భక్తుల కోంగు బంగారంగా వీరాజిల్లుతున్న వేపినాపి గ్రామ దేవత శ్రీ పోతుకోండ అంకాళమ్మ తల్లికి నిర్వహిస్తున్న 14 వ శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా శుక్రవారం అమ్మవారికి మహర్నవమి సందర్భంగా మహిషాసుర మర్దినీ దేవి అలంకారం నిర్వహించారు. ఉదయం అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు, పూలాంగి సేవ నిర్వహించారు. పలు రకాలైన పుష్పాలతో అమ్మవారిని సుందరంగా అలంకరించి అమ్మవారికి శ్రీ మహిషాసుర మర్దినీ దేవి అలంకారం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలోపాల్గోని మహిషాసుర మర్దినీ దేవి గా వున్న అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. మద్యాహ్నంపలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలైన పాపకన్నువేణుగోపాల్ రెడ్డి, పర్యవేక్షకులు వరదబండి వెంకట సుబ్బారెడ్డి, రావు శ్రీనివాసరావు, ఆలయ అర్చక స్వామి బి.రాజమోహన్ స్వామి, పెద్ద ఎత్తున భక్తులు తదితరులున్నారు.

## 2 వేల మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టిన సంయుక్త సేవా సంస్థ



**కావలి రూరల్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని సంయుక్త సేవా సంస్థ ద్వారా 2 వేల మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందని సంయుక్త సేవా సంస్థ గౌరవ సభ్యులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్లా రఘుకుమార్‌రెడ్డి, విశ్రాంత అధ్యాపకులు యం.వి.యన్.ప్రసాదరావులు తెలిపారు. మొదటి విడతగా శుక్రవారం సంయుక్త సేవా సంస్థ సభ్యుల సహకారంతో కావలి పట్టణం బాపూజీనగర్‌లోని కమ్యూనిటీ సెంటర్‌లో 14 మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గతంలో సంయుక్త సేవా సంస్థ ద్వారా 1600 మొక్కలు పైగా నాటడం జరిగిందన్నారు. ఇప్పుడు మరో 2 వేల మొక్కలు నాటేందుకు నేడు శ్రీకారం చుట్టామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం తమ సంస్థ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగి ందన్నారు. దీనికి దాతల నుంచి మొక్కల రూపంలో సహాయం కోరుతు న్నామ న్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత సంయుక్త సేవా సంస్థ తీసుకుంటుందన్నారు. ఈ రోజు కమ్యూనిటీ సెంటర్ నందు టెంకా య, కొండ ఉసిరి, తినే ఉసిరి, బత్తాయి, నిమ్మ,కమలా, చింత చెట్లను నాటామ న్నారు. గతంలో ఈ సెంటర్‌లో నాటిన మొక్కలు పెరిగి పెద్దవై కొన్నింటికి కాయలు కూడా కాయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మేథ జూనియర్ కళాశాల డైరెక్టర్ పి.జానకిరాం, బి.కె.చల పతిరావు ,బిసిబిహెచ్ నెంబర్ 2 కావలి వార్డెన్ బి.కె.చలపతిరావు, రుద్రకోట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం శ్రీనివాసులు, జి.సుబ్బరామిరెడ్డి, వి.ఎన్.రెడ్డి, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్రలు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రంలో కాంద్ర సతీష్‌నాయుడికి ఘనసన్మానం




**బిట్రగుంట, అక్టోబరు 11 ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో శుక్రవారం ప్రముఖ సంఘ సేవకులు కాంద్ర సతీష్‌నాయుడు, ఆయన సతీమణి తేజశ్వనిలను ఘనంగా సన్మానించారు. తిరుపతి నుండి కావలి వెళ్తూ దసరా పండుగకు పిల్లలకు పండ్లు పంపిణీ చేయాలని ఆదరణ కేంద్రానికి వచ్చిన సతీష్‌నాయుడుని పిల్లలు ఆనందంతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు మాట్లాడుతూ సతీష్‌నాయుడు ఆదరణ కేంద్రం శాశ్వత దాతని తెలిపారు. ఆయన ప్రతి నెల ఆదరణ కేంద్రంలో అనాథలకు ఆకలి తీరుస్తున్నారని తెలిపారు. సతీష్‌నాయుడు సేవాగుణాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకురాలు భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ పొరుగు సేవల సిబ్బందికి నూతన వస్త్రాలు బహుకరణ



**కావలి, అక్టోబరు 11 ప్రభాతవార్త :** విజయదశమి పండుగ సందర్భంగా కావలి ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న పొరుగు సేవల సిబ్బందికి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు శుక్రవారం నూతన వస్త్రాల్ని బహుకరించారు. డిపో మేనేజర్ శ్రీనివాసులు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డాకారపు రవిప్రకాష్‌లు తమ సొంత నిధులతో బస్టాండ్‌లో పొరుగు సేవల పారిశుధ్య కార్మికులు, ఇతర కార్యాలయ సిబ్బంది 15 మందికి నూతన వస్త్రాల్ని అందజేశారు. పాతవూరు అయ్యప్ప దేవాలయం నిర్వహణ కమిటీ బాధ్యులు విశ్రాంత ఎల్ఐసి అధికారి రవీంద్రనాథ్ చేతుల మీదుగా ఈ వస్త్రాల్ని అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇతర ఉద్యోగులలాగే పొరుగు సేవల సిబ్బంది దసరా పండుగ సంతోషంగా జరుపుకోవాలని చిరుకానుక అందజేశామన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



**కోవూరు, అక్టోబర్ 11 ప్రభాత వార్త :** పర్యావరణ పరిరక్షణకు గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని పచ్చిపాల రామనా థమ్మ జిల్లా పరిషత్ బాలికో న్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయిని ఝూన్సీ రాణి తెలి పారు. స్థానిక పాఠశాల ఆవర ణంలో శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ కోవూరు , పడుగుపాడుకు చెందిన బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ఇష్టానుసారంగా మొక్కలను నరికివేయడం వలన వాతావరణంలో సమతుల్యత ఏర్పడి సకాలంలో ఆశించిన మేర వర్షాలు కురవని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మొక్కలను విరివిగా నాటినప్పుడే పర్యావరణ పరిరక్షణ జరిగి సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్లు సామాజిక కార్యక్రమంలో భాగంగా ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ మేనేజర్లు ఎంవీ చరణ్, డి. విజయ్‌కుమార్, ఫీల్డ్ ఆఫీసర్లు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## సిమెంట్ నిర్మాణానికి స్థల పరిశీలన



**కోవూరు, అక్టోబర్11 ప్రభాతవార్త:** కోవూరు మండలంలోని కోవూ రు పంచాయతీ పరిధిలో ఈ నెల 17వ తేది చేపట్టనున్న పల్లె పంచాయతీ కార్యక్రమానికి సంబంధించి మంజూరైన సిమె ంట్ రోడ్ల ప్రాంతాలను శుక్రవా రం పంచాయతీ రాజ్ డీఈ మోహన్‌రావు, ఏఈ పరమేశ్వరలింగంతో కలిసి నిశితంగా పరిశీలించారు. స్థానిక కైలాస భూమికి వెళ్లే రహదారి , శాంతినగర్ మూడవ వీధి, పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని సాలుచింతల సెంటర్ ప్రాంతంలో ఈ సిమెంట్ రోడ్డు నిర్మాణాలు చేపట్టే ప్రాంతాలను ఆయన పరిశీలించారు.

## ప్రశాంతి రెడ్డి చొరవతో దారి ఏర్పాటు



**విడవలూరు, అఅక్టోబర్ 11, ప్రభాతవార్త :** మండల పెద్దపాలెం గ్రామ మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లాలంటే బకిన్ కెనాల్ ద్వారా వెళ్లాలి కెనాల్ పూర్తిగా పూడిపోవడంతో మత్స్యకారులు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని మీనంగారి తిరుపతయ్య తెలిపారు. సముద్రంలోకి వెళ్లాలంటే కెనాల్ ద్వారా వెళ్లాలి 50 మీటర్లు పూడిపోయిన పూడిక తొలగిస్తే దారి ఏర్పడుతుంది. తద్వారా మత్స్యకారులు తీరంలోకి వెళతారని కోరారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి మూడు రోజుల్లో పనులు ప్రారంభం చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడంతో మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాపులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## అభివృద్ది అంటేనే బీజేపీ



**నెల్లూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త-వైద్యం :** దేశ, రాష్ట్రాల అభ్యున్నతి భారతీయ జనతా పార్టీ, ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమవుతుందని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకా ప్రవీణ్‌ఖుమార్ అన్నారు. శుక్రవారం నగరంలోని గౌమతి నగర్, సర్వేపల్లి కాలువ కట్ట ప్రాంతాల్లో శుక్రవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పలువురు బీజేపీ నేతలు కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సభ్యత్వం తీసుకోవడం ద్వారా బీజేపీ కుటుంబంలో చేరాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామ మందిరం, త్రిపుల్ తలాక్ రద్దు, మహిళా బిల్లు, వన్ నేషన్ వన రేషన్, సివిల్ కోడ్ లాంటి ఎన్నో అసాధ్యాలు బీజేపీతోనే సాధ్యమని ప్రజలకు వివరించి బీజేపీ సభ్యత్వం నమోదు చేయించాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ఘంటా విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## దగదర్తి శివాలయంలో సుహాసిని పూజ



**దగదర్తి, అక్టోబరు 11 ప్రభాతవార్త :** దగదర్తి గ్రామంలోని శివాలయంలో శుక్రవారం సుహాసిని పూజ ఎంతో వైభవంగా జరిగింది. ఈ పూజలో వేల మంది భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిం చారు. ఈ కార్యక్రమం కిషోర్‌స్వామి సమక్షంలో జరిగింది.

## ఎస్‌ఐ శ్రీనివాసరావ్‌ను కలిసిన సుదర్శన్



**మర్రిపాడు, అక్టోబర్11ప్రభాతవార్త:** మర్రిపాడు మండల ఎస్‌ఐ కాసుల శ్రీనివాసరావును శుక్రవారం జిల్లా విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ మాజీ సభ్యులు శేషం సుదర్శన్ కలిశారు. ఈసందర్భంగా ఆయన మండల ంలో శాంతిభద్రతలను కాపాడాలని, మహిళ లకు సంబంధించిన విషయాల్లో పటిష్టమైన భద్రతా చర్యలు కల్పించాలని , మద్యం అమ్మకాలను అరికట్టాలని , ఇసుక అక్రమరవాణాను అరికట్టాలని ఎస్‌ఐని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కొప్పోలు రఘు, మహిళా నాయకులు జయప్రద, సుజాత పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు



**మర్రిపాడు, అక్టోబర్11ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మర్రిపాడులో వెలసియున్న దుర్గమ్మతల్లి కి మర్రిపాడు ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మదీవెనలు ఉంటే అన్ని ఉన్నట్టే పిల్లా పాపలతో పచ్చగా నూరేళ్ళు ఆతల్లి దీవెనలతో బ్రతకాలని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పూజారి ప్రతి కుటుంబాన్ని గ్రోతం తెలుసుకొని కుటుంబ సభ్యులందరి పేరుతో అభిషేకించారు. ఈకార్యక్రమంలో మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజాకార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ మహిషాసుర మర్దినిగా బద్రకాళీఅమ్మవారు.



**కలిగిరి, అక్టోబర్11, యప్రభాతవార్త;** కలిగిరి మండలంలో దశరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. 9వ రోజెన శుక్రవారం అమ్మవారు శ్రీ మహిషా సురమ ర్ది నిగా బక్తులకు దర్శన మిచ్చారు. కలిగిరి శివా లయంలోనూ శ్రీ పర్వత వర్దినీ దేవి శ్రీ మహి షాసుర మర్దిని అవతారంలో బక్తులకుదర్శన బాగ్యం కల్పించారు. దుష్టశిక్షణ, శిష్టరక్ష ణకోసం దేవతలు అమ్మవారిని మహిషాసుర మర్దిని అవతారంలో దుష్ట శిక్షణ గావిస్తారు. అదేఅవతారంలోశుక్రవారం అమ్మవారు. 9రూపాల్లో ఒకటైన మహిషాసుర మర్దినిగా అవతారం దాల్చారు. మండలంలోని తెల్లపాడుల్లో శ్రీ బద్రకాళీ అమ్మ వారి ఆలయంలో 9వరోజు అమ్మవారు మహిషాసురమర్దిని రూపంలో బక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఉదయంనుండి ప్రత్యేక కుంకుమ పూజ లు, అలంకరణ, ప్రత్యేక పూజలు, తీర్ద ప్రసాదలు అందజేశారు. వేడుకలు తిల కించేందుకు బక్తులు విరివిగా పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో విలసిల్లాలి

**నెల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో సిరిసంపదలు భోగభాగ్యాలతో విలసిల్లాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన ఒక ప్రకటనలో ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని, జగన్మాత ఆశీస్సులతో అందరూ సిరిసంపదలు, అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండి దుష్టశక్తులపై విజయం సాధించి విజయవంతంగా రాష్ట్రాన్ని పరిపాలించే శక్తియుక్తులు ప్రసాదించాలని, ఈ విజయదశమి అందరికి ఎనలేని విజయాలు అందించాలని మంత్రి అభిలాషించారు.

## ప్రజా ప్రతినిదులకు పనికిరాని ప్రభుత్వ ధృవీకరణ పత్రాలు



**కలిగిరి, అక్టోబర్11, ప్రభాతవార్త;** ప్రభుత్వంపారదర్శకంగా పని చేయాలనే ఉద్దేశ్యంతో ప్రజలకు జవాబుదారీ తనంతో పనిచేస్తున్నా అది క్రిందస్థాయికి చేరడంలేదనేది జగమెరిగిన సత్యం. దీనికి ఉదాహరణ కలిగిరియంపిడిఓ కార్యా లయంలో జరిగింది. ప్రజాధనంతో తయారుచేసిన ప్రభుత్వ ధృవీకరణ పత్రాలు ఎందుకూ పనికిరాకుండా పడేసిన సంఘటన జరిగింది. ప్రతినిదులకు అందాల్సిన ధృవీకరణ పత్రాలు ఎవరికీ పట్టనట్లుగా ఎక్కడంటే అక్కడపారవేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే ప్రభుత్వం ప్రతి మండల అభివృ ద్దికార్యాలయంలో రెండురోజులపాటు పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలంటూ ప్రభుత్వం గ్రామ ఉపసర్పంచిలకు, వార్డు సభ్యులకు శిక్షణాతరగతులు నిర్వహించాలన్నజిఓ జారీ చేసింది. దీని ప్రకారంఈ నెల 9,10వ తేదీలలో రెండు రోజుల పాటు రాష్ట్రమంతా శిక్షణాతరగతులు నిర్వహించచారు. ఆ క్రమంలోనే కలిగిరి యంపిడిఓ కార్యాలయంలోకూడా శిక్షణాతరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమాచారం అందిందోలేదో తెలియదు కానీసబ్యులు చాలావరకు హాజరుకాలేదు. అయితే రెండడురోజుల శిక్షణా కార్యక్రమం అయ్యిందనికార్యక్రమాన్ని ముగించిన అధికారులు వచ్చిన వారికి ప్రభుత్వం తరపున యంపిడిఓ కార్యాలయంనుండి శిక్షణలో పాల్గొన్నట్లు వివరాలు అన్నియూతెలుసుకున్నట్లు చెప్పి వచ్చిన వారికి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఇక మిగిలిపోయిన ధృవీకరణ పత్రాలు చెత్తబుట్టల్లోనూ, కిటికీలల్లోనూ విసిరి వేశారు. ఇదిచూసిన ప్రజలు మాత్రం ప్రభుత్వం శిత్త సుద్దితో పనిచేయాలని తలచినా అదికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆలోచన పక్కదారి పడుతుందని సెటైర్లు వేస్తున్నారు.

## బస్సులలో తనీఖీలు నిర్వహించిన సిఐ వేమారెడ్డి



**సంగం అక్టోబర్ 11 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలో బస్టాండ్ సెంటర్‌లో సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్ వాహనాలను తనీఖి చేశారు. సాధారణ తనీఖిలలో భాగంగా ఈకార్య క్రమాన్ని నిర్వ హించినట్లు సిఐ వేమారెడ్డి తెలిపారు. ఆర్టీసి బస్సులలో కూడా తనీఖిలు నిర్వహిం చడం,ప్రజలకు అవగాహన కల్పించడం ప్రజల్ని విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్ర మంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మానుగుంట



**కందుకూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికి మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. లోకకంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి అని ఆయన అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచిదే వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో కందుకూరు నియోజకవర్గ ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్దించాలని, ఆ కనకదుర్గమ్మ వారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మానుగుంట మహీధర్‌రెడ్డి ఆకాంక్షించారు

## మర్రిపాడులో 70దరఖాస్తులు



**మర్రిపాడు, అక్టోబర్11ప్రభాతవార్త:** ఉదయగిరి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మర్రిపాడు మండలంలోని 5మద్యం షాపులకు గాను శుక్రవారం 70దరఖాస్తులు అందాయని ఉదయగిరి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ తన్నీర్ లక్ష్మణదాస్ తెలిపారు. మర్రిపాడు మండలంలోని 5షాపులకుగాను గెజిట్ నెంబర్ 100కు 13 దరఖాస్తులు, గెజిట్ నెంబర్ 101కి 13దరఖాస్తులు, 102కి 14, 103కి 15, 104కి 15 దరఖాస్తులు మొత్తం 70దరఖాస్తులు అందాయని ఆయన తెలిపారు. శుక్రవారం మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు చివరిరోజు కావడంతో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు నమోదయ్యాయని ఆయన తెలిపారు.

## ఆత్మకూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 316దరఖాస్తులు



**ఆత్మకూరు, అక్టోబర్11ప్రభాతవార్త:** ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని 13మద్యం షాపులకు గాను శుక్రవారం సాయంత్రం 7గంటల సమయానికి 316దరఖాస్తులు వచ్చాయని ఆత్మకూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎ.వి.రమణమ్మ తెలిపారు. ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆత్మకూరు,అనంతసాగరం, ఏఎస్‌పేట, కలువాయి మండలాలకు సంబంధి చి 13షాపులకు గాను 316దరఖాస్తులు దాఖలు కావడంతో రాష్ట్ర ప్రభుత్వానికి 6కోట్ల 32లక్షల రూపాయలు ఖజానాకు జమ అయినట్లు ఆమె తెలిపారు. నెల్లూరు నగరంలోని కస్తూరీబా కళాక్షేత్రంలో 14వ తేదీ ఉదయం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆధ్వర్యంలో లక్కీడ్రా జరుగుతుందన్నారు. ఈ డ్రాలో షాపులు పొందిన దరఖాస్తు దారులు ప్రభుత్వం నిర్ణయించిన లైసెన్స్ ఫీజులో 1వ వంతును ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందన్నారు. మొత్తం ఆరు వాయిదాలకు గాను ఒక వాయిదా నగదును ప్రభుత్వానికి చెల్లించాలన్నారు. 16వ తేదీన షాపులను విజేతలైన దరఖాస్తు దారులకు ప్రభుత్వం మద్యం దుకాణాలను నూతన ఎక్సైజ్ మార్గదర్శకాల ప్రకారం స్వాధీనం చేస్తారని సిఐ రమణమ్మ తెలిపారు. షాపులు దక్కించుకున్న లైసెన్సు దారులు ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆమె తెలిపారు.

## పగతి చారిటీస్‌లో నూతన రెస్ట్ రూమ్స్‌ని ప్రారంభించిన రమాదేవి




**నెల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని అయ్యప్ప గుడి సమీపంలో ఉన్న ప్రగతి చారిటీస్ నూతన రెస్ట్ రూమ్స్‌ని రాష్ట్ర మంత్రి పొంగూరు నారా యణ సతీ మణి రమాదేవి శుక్ర వారం ప్రారంబి ంచారు. ఈ సంద ర్భంగా పొంగూరు రమాదేవి మీడియాతో మాట్లాడారు. ఈ చారిటీస్‌ని సురేష్, సుశీల దంపతులు స్థాపించారని, గత 25 ఏళ్లుగా దీనిని నడుపుతున్నారన్నారు. హాస్టల్‌ని నడపడం వేరని, లేకుంటే కొంత మంది పిల్లల్ని చూసుకోవడం వేరని, అలాగే అనాధ శరణాయాలను రన్ చేయడం కూడా వేరన్నారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే ఫిజికలీ ఛాలెంజెడ్ కిడ్స్‌ని డీల్ చేయడం అనేది ఎంతో సహనం, ఓర్పు ఉండాలన్నారు. ఇక్కడ ఉండే ప్రతి ఒక్కరిది ఒక్కో రకమైన ప్రత్యేక కథ అన్నారు. అందువల్లే ఈ చిన్నారుల పరిస్థితి చూడగానే వాళ్లకి ఏదో ఒకటి చేయాలని అనిపించిందన్నారు. వారికి ఎంతో అవసరమైన బాత్ రూమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందుకు ఆ చిన్నారులు చిరునవ్వులు, సంతోషంతో తనకు కృతజ్ఞతలు తెలియజేశారని ఆనందం వ్యక్తం చేశారు. వాళ్లకి సహాయం చేసేందుకు తనకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా ఇక్కడున్న చిన్నారులందరిని ఎంతో ఓపికగా, సహనంతో చూసుకుంటున్న చారిటీస్ నిర్వాహకుల సేవల్ని రమాదేవి ప్రత్యేకంగా అభినందించారు. చివరగా పిల్లందరికి రమాదేవి హ్యాపీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చారిటీస్ నిర్వాహకుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాళ్లపాడు ప్రాజెక్టులోకి చేరిన సోమశిల జలాలు



**కందుకూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** రాళ్లపాడు ప్రాజెక్టుకు సోమశిల ప్రాజెక్టు నుంచి తరలివస్తున్న గంగమ్మకు పాడిపంటలు సమృద్ధిగా పండాలి అంటూ శుక్రవారం ఉదయం 10గంటలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పసుపు కుంకమ, పూలు, చీర సమర్పించారు. కొబ్బరికాయ కొట్టి మంగళహారతి ఇచ్చి స్వాగతం పలికారు. కందుకూరు ప్రాంతానికి సోమశిల ప్రాజెక్టు నుంచి రావాల్సిన నీటిని సోమశిల ఉత్తర కాలువ ద్వారా విడుదల చేశారు. ఆ నీరు మర్రిపాడు, అనంతసాగరం, ఆత్మకూరు, ఏఎస్‌పేట, కలిగిరి, కొండాపురం మీదుగా రాళ్లపాడు ప్రాజెక్టుకు చేరుకుంది. ఈ సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్థానిక మండల నాయకులు, రైతులతో కలిసి ఉత్తర కాలువ ద్వారా నీరు ప్రవహిస్తున్న ప్రాంతంలో అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి పెన్నమ్మకు మంగళహారతి ఇచ్చారు. నీరు నిరంతరాయంగా సరఫరా జరిగి నియోజకవర్గం పాడి పంటలతో సస్యశ్యామలం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని, ముఖ్యంగా నీటి పారుదల శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ప్రస్తుతం ఉమ్మడి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు సూచనలతో ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు, జిల్లా మంత్రి పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజె క్టు నుంచి రాళ్లపాడు రిజరా ్వయర్‌కు రావాల్సిన 1.5 టీఎంసీల నీటిని విడుదల చేయడానికి కృషి చేశారని తెలిపారు. రాళ్లపాడు ప్రాజె క్టు కాలువ ముమ్మత్తులకు గేట్లు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 3.5 లక్షల రూపాయలు విడుదల చేశారని తెలిపారు. కాలువల్లో పూడిక తొలగించి నీరు చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అక్కడి నుంచి కొండాపురం మండలం జిర్రావారిపాలెం వద్ద సోమశిల ఉత్తర కాలువ నుంచి రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు ప్రవహించే కాలువను పరిశీలించారు. అక్కడక్కడ నెలకొన్న సమస్యలను గుర్తించారు. చిన్నపాటి బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం ద్వారా నీటి పారుదలకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన రాళ్లపాడు రిజర్వాయర్‌కు చేరే విధంగా కృషి చేస్తానని ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై ఉదయ గిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌తో మాట్లాడి ఇద్దరం కలిసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు .ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నాయకులు బొల్లినేని రమణయ్య, మద్దెల రామారావు, ఆడపా రంగయ్య, షేక్ నాయబ్ రసూల్, గొర్రెపాటి సాంబయ్య, సోంపల్లి మనోహర్, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అర్బన్‌క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ ఎడిషన్ ఆవిష్కరణ

**నెల్లూరు, అక్టోబరు11 ప్రభాతవార్త-విద్య :** తమ సంస్థ నుండి నూతన అర్బన్‌క్రూయిజర్ హైరైడర్ నూతన ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ను ఆవిష్క రించటం సంతోషంగా ఉందని టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్,సర్వీస్,యూజ్డ్ కార్స్ బిజినెస్ అధ్యక్షులు శబరి మనోహర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 2022లో విడుదలైన అర్బన్‌క్రూయిజర్ వినియోగదారుల మన్ననలు అందుకుందన్నారు. పెరుగుతున్న ఆదరణకి అరుగుణంగా మంచి ఆఫర్స్, నూతనీక రణలతో ఈ నూతన వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రత్యేక మైన టిజిఏ ప్యాకేజీని ఈఅర్బన్‌క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ ఎటిషన్‌లో అందుబాటులోకి తీసుకువ చ్చామన్నారు. వినియోగదారులకు ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని అందించటమే లక్ష్యంగా ఈ వాహనాన్ని రూపొందించటం జరిగిందన్నారు. ప్రత్యేకంగా ఆవిష్కరించిన ఈ వాహనం ఈనెల 31నుండి దేశంలోని అన్నీ డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంటుందన్నారు. వినియోగదారుల కోసం 50817 కాంప్లిమెంటరీ ప్యాకేజిని కూడా అందిస్తున్నామని అందరూ తమను ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

